
రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్
జమీందార్

నటీనటులు

★

నాగేశ్వరరావు

కృష్ణకుమారి

రేలంగి

విజయలక్ష్మి

గుమ్మడి

సూర్యకాంతం

రక్తకన్నీరు నాగభూషణం

హేమలత

కె. సత్యనారాయణ

లింగమూర్తి

నెల్లూరు కాంతారావు

Ch. కృష్ణమూర్తి - కృష్ణయ్య

మాస్టర్ సూరిబాబు

నిర్మాత :

తమ్మారెడ్డి కృష్ణమూర్తి

స్క్రీన్-ప్లే & దర్శకత్వం :

వి. మధుసూదనరావు

సాంకేతిక నిపుణులు

రచన : ముళ్ళపూడి వెంకటరమణ

పాటలు : సి. నారాయణరెడ్డి, ఆరుద్ర, దాశరథి, కొసరాజు

సంగీతం : టి. చలపతిరావు

కళ : జి. వి. సుబ్బారావు

కూర్పు : అక్కినేని సంజీవరావు

నృత్యము : హీరాలాల్

స్టిల్సు : యం. వి. రాఘవయ్య, విజయవాడ

మేకప్ : కె. నరసింహారావు, జి. సత్యనారాయణ

ప్రొడక్షన్ : తమ్మారెడ్డి రఘురామారావు, జి. వి. రామకృష్ణారావు

దుస్తులు : కె. సూర్యారావు, నూకరాజు

అసోసియేట్ డైరెక్టర్ : పి. సి. రెడ్డి, బి. ఎ.

అసిస్టెంట్సు : భాస్కర్, టి. యల్. బాబు

డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ : సెల్వరాజు

ఆపరేటివ్ కెమెరా : పాచూ

నేపద్య గాయకులు :

ఘంటసాల, సుశీల, జానకి, వసంత్, జయదేవ్

క్షమతేంద్ర ప్రెస్, విజయవాడ - 8.

పాటలు

పాట నెం. 1 — రచన : దాశరధి

పాడినవారు : ఘంటసాల, సుశీల, & పార్టీ

అతడు : అమ్మాయిగారూ చాలా చాలా
కోపంగా వున్నారు, కోపంగా వున్నారు
కోపంలోనే ఎంతో అందంగా వున్నారు

గ్రూప్ : అమ్మాయిగారూ
ఓ అమ్మాయిగారూ

ఆమె : అబ్బాయిగారూ చాలించండి
మీ జోరు మీ తీరు మా కెంతో బేజారు
చాలా చాలా జోరు, తగ్గాలండీ మీరు

గ్రూప్: అబ్బాయిగారూ
ఓ అబ్బాయిగారూ

అతడు: అది జడా పాము జడా
తొలివలపు కొరడా

స్నే : అది మన్మథుని చెఱకు గద ॥హోయ్॥

అతడు: కోడెత్రాచు వంటి జడనూ
ఏల మాపై విసురుతావు
ఆ....ఆ....వహ్వా....వహ్వా

గ్రూ : కోడెత్రాచు

స్నే : అసలు జడ ఒక జానెడే
ఆ పైది ఆమెది కాదులే

గ్రూ : అసలు

ఆమె : షటప్....షటప్

గ్రూ : అమ్మాయిగారూ

ఆమె : ఓ....రాజా ఓ బుల్లిరాజా ఆపండి
మీ బాజా....

ఆపండి మీ బాజా

స్నే : తింటాను తియ్యని కాజా

ఆమె: ఆ....ఆ....

స్నే : వహ్వా వహ్వా....

ఆమె : హీరోపోజులు చాలులే
మీ డాబులన్నీ తెలుసులే

గ్రూ : హీరో పోజులు
స్నే : ఆ పోజు సొంతం కాదులే
సినిమాలు పెట్టిన శిక్షలే
గూ1: ఆ పోజు
గూ1: షటప్ .... షటప్
గూ1: అబ్బాయిగారూ
అతడు: ఓ భామా
స్నే : హా ప్రాణేశ్వరా
ఆమె: వయ్యారిభామా అదిమోమా చందమామా ...
స్నే : కాదు గులాబి జామా
అతడు: వెన్నెలంతా ఎగిరి వచ్చి
ముఖముపై నిలచిందిలే
గూ1: వెన్నెల
స్నే : పులుముకొన్న రంగు పోతే
అసలు రంగు బయట పడులే
గ్రూ : పులుము॥
గ్రూ : షటప్ .... షటప్ .... అబ్బాయిగారూ
అతడు: మీసమున్న మొగవాళ్ళం
రోసమున్న మొనగాళ్ళం
అన్నిటిలో పై వాళ్ళం
అందుకనే గొప్పవాళ్ళం
ఆ .... ఆ ....
గూ1: శ్రీమద్రమారమణ గోవిందో హరి
ఆమె : రొయ్యకు లేదా బారెడు మీసం ....
సం ... సం ... సం
మా అవ్వకు లేదా పుట్టెడు రోషం ...
షేమ్ ... షేమ్ ...
గూ1 : రొయ్యకు
ఆమె : కట్టిపెట్టండి పైపై వేషం
అట్టే పేలితే పంటికి మోసం
అతడు: అమ్మాయిగారూ ...

పాట నెం. 2 రచన : సి. నారాయణరెడ్డి
పాడినవారు : ఘంటసాల, సుశీల
అబ్బాయి : పలకరించితేనే ఉలికి ఉలికి పడతావు
నిన్ను ప్రేమిస్తే ఏం జేస్తావు

మనసు వెనవేస్తే ఏమౌతావో ....

అమ్మాయి: ఉలికి పాటుతోనే పులకరించి పోతావు
నేను జౌనంటే ఏం జేస్తావో
కాదు పొమ్మంటే ఏమౌతావో

అబ్బాయి: ఒలక నడుము హొయలు చూసి
మురిసిపోదును
జిలుగు పైట నీడలోన పరవశింతును
॥ఉలికి॥

అమ్మాయి: పొగను లొలుకు నడుము హొయలు
చూడనీయను ॥పొగను॥
కడకొంగున నిను బిగించి నడచి
పోదునూ ॥ఉలికి॥

అబ్బాయి: పువ్వునై కురులతో పొంచి యుందును
నవ్వునై పెదవిపై పవ్వళింతునూ ....
పువ్వునై ॥

అమ్మాయి: పూలతోడ నిన్నుకూడ ముడుచుకొందును
పెదవిపైన అదిమి నిన్ను కదలనీయనూ
॥పలకరించితేనే॥

అబ్బాయి: కలలనైన నిన్ను నేను కలుసుకొందునూ
దొంగనై దోర వలపు దోచు కొందునూ
॥కలల॥

అమ్మాయి: చిలిపి చిలిపి మాటలింక చెల్లవందును
తొలివలపుల తియ్యదనం తెలుప
మందునూ ...

అబ్బాయి । పలకరించితేనే
అమ్మాయి । ఉలికిపాటు

పాట నెం. 3 రచన : కొసరాజు

పాడినవారు : ఘంటసాల

అతడు: కస్తూరి రంగ రంగా, చిన్నారి
కావేటి రంగ రంగా ...
బంగారు ముద్దుకొండ, బజ్జోర
నీ కడుపు చల్లగుండ
చక్కో ....హాయి ....
నీ యిల్లు నేలగట్ట, బొబు
నీ నోట బెల్లంబు గొట్ట

నీ యింట సిరులు బుట్టి
చీమలై చుట్టాలు చుట్టుముట్టి
చకో....ఆయి...   ॥కస్తూరి రంగ॥
అమ్మకు తీరిందిరా, ఇపుడే
నీఅయ్యామనసూరిందిరా-పానకంలో పుడకలా
ఇంక నీ అగడము చాలించరా
చకో...ఆయి....   ॥కస్తూరి రంగ॥
రామయ్య వంటి తండ్రి
అచ్చముగా సీతమ్మవంటి తల్లి
లక్ష్మణుడ నేనుండగా
ఓరేయ్ చిట్టితండ్రి ఇటు చూడరా
లక్ష్మణుడ నేనుండగా నీ కింక
లోటేమిరా ....   ॥కస్తూరి రంగ॥

పాట నెం. 4   రచన : సి. నారాయణరెడ్డి
పాడినవారు : ఘంటసాల, సుశీల

అతడు : ఆ నవ్వుల కోసమే నేను కలలు కన్నాను
ఆ నడకల కోసమే నేను కాచుకున్నాను
ఆమె : ఈ నవ్వులు ఎవ్వరివి-నీవే చిలికించినవి
ఈ నడకలు ఎవ్వరివి-నీవే నడిపించినవి
అతడు : నీ జీవనరాగాలే నాలో వినిపించినవి ఓ..
ఆమె : నాలో వినిపించినవి   ॥ఆ నవ్వుల॥
ఆమె : అల్లుకొన్న ఆశలన్నీ పల్లవించె ఈనాడే
మరులుగొన్న బాసలన్నీ పరిమళించె
ఈ వేళా ....
అతడు : చేరలేని నీలాకాశం శిరసువంచె
మనకోసం ...
ఆమె : శిరసు వంచె మనకోసం ... ॥ఆనవ్వుల॥
ఆమె : ముందు నీవు నిలుచుంటె
నందనాలు కావాలా ....
మనసులోన నీ వుంటే
మందిరాలు నా కేల...
అతడు : కడలిలోని తరగల ఓలె
కలసిపోద మీ వేళ ....ఓ ....
ఆమె : కలిసి పోద మీ వేళ   ॥ఆ నవ్వుల॥
అత॥ఆమె: ఓ ....ఓ ....ఓ ....ఓ ....

పాట నెం. 5 రచన : ఆరుద్ర

పాడినవారు : ఘంటసాల, సుశీల

సెక్రటరీ: చుక్కలు పొడిచేవేళ
అహఁ మక్కువ తీరే వేళ
ఆడపిల్లే పొడుపు కధ పొడవాలీ
అందగాడే తెలుసుకొని విప్పాలి.
కిటకిట తలుపులు కిటారి తలుపులు
వేసిన తీసిన చప్పుడు కాపు
ఏమిటి ? ఏమిటి?

హీరో: కిట కిట తలుపులా, ॥ఓహో॥
కిటారి తలుపులా ....
కిట కిట తలుపులు, కిటారి
తలుపులు గడసరి చూపుల
కన్నుల రెప్పలు, కన్నుల రెప్పలు
॥చుక్కలు పొడిచే॥

సెక్రటరీ: దిబ దిబలాడేవి రెండూ
దిబ్బెక్కి చూసేవి రెండూ
ఆలకించేవి రెండూ
అందుకొనేవి రెండూ
ఏమిటి ?

హీరో: దిబదిబ లాడేవి రెండా
ఆహా దిబ్బెక్కి చూసేవి రెండా
దిబదిబలాడేవి కాళ్ళు
దిబ్బెక్కి చూసేవి కళ్ళు
ఆలకించేవి చెవులు
అందుకో బోయేయి చేతులు. చేతులు
॥చుక్కలు పొడిచేవేళ॥

సెక్రటరీ: తండ్రిని చంపి, తాతను గూడి
తండ్రిని కన్నది తానెవ్వరూ ....

హీరో: తండ్రే పెరుగూ, తాతేపాలు
తండ్రే పెరుగూ, తాతేపాలు
తానే చిలికిన చల్లమ్మ చిలికిన చల్లమ్మ ...

సెక్రె: ఆఁ

హీరో: పౌనమ్మా పిచ్చిపుల్లమ్మా, పిచ్చి పుల్లమ్మా ...

హీ॥ సె॥: చుక్కలు పొడిచేవేళ ....

పాట నెం. 6 రచన : ఆరుద్ర


పాడినవారు : ఎస్ జానకి

నేనే.... .... – ఆ ఆ....ఆ....
నేనే,...నేనే.... లేత లేత పూలబాలను
తేనెటీగ సోకినా తాళజాలను
నేనే....నేనే....నేనే.... పూల బాలను
తాళజాలను....నేనే....
కాని మాటలాడగా కలత రేపగా కలత రేపగా
లేని పోని చనువుతో మేనితాకగా మేని తాకగా
రాలుదాయి చూపుతో రవ్వచేసినా
చిదిమినా. అదిమినా, జ్వాలరేగును
పూలబాలను, తాళజాలను.... ॥నేనే॥
పొందులేని విందుకై పొంచి చూడగా
పొంచి చూడగా
అందరాని దానికై ఆశ లెందుగా
మొగలిపూల పరిమళాల
సొగసు లాడనీ, మొరటుగా
కోరినా. మోసమౌనులే. ॥నేనే॥

పాట నెం. 7 రచన : సి. నారాయణరెడ్డి

పాడినవారు : పి. సుశీల

నీ తోడె వుంటాను శేషగిరి బావా
నీ మాటే వింటాను మాటకారి బావా ॥నీతోడె॥
ఒక్కడాన్నైపోయి దిక్కుమని నేనుంటే
వెన్నెలే నువ్వులేక వెచ్చనై పోతుంటే ॥ఒక్క॥
కంటికే నిదురుందా
కాలమే కదిలిందా
సొగసరి బావా, గడసరి బావా ॥నీ తోడే॥
నీవు నడచిన జాడ నాకు వెన్నెలవాడ
నీవు నిలచిన నీడ నాకు రవ్వల మేడ
నీవు లేకుంటేను నేను లేనే లేను
సొగసరి బావా గడసరి బావా ॥నీతోడే॥
కంటిపాపలలోన కాపురం వుంటాను
గుండెలోనా నేను గూడు కట్టుకుంటాను ॥కంటి॥
నన్ను దోచిన వాడ నిన్ను దోచగ లేనా
సొగసరి బావా – గడసరి బావా ॥నీ తోడే॥



రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్
జమీందార్